ఆలయంలో మౌలిక వసతులు కల్పిస్తాం

రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠలో పూజలో పాల్గొన్న ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్

మల్కాజిగిరి, ఆగస్టు 25: ఆలయంలో మౌలిక వసతులు కల్పిస్తామని ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. ఆదివారం అల్వాల్ సర్కిల్ శ్రీసాయినగర్ కాలనీలో శ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, నరేందర్, రాజు, గణేష్, సతీష్, రేవంత్‌రెడ్డి, శ్రీనివాసులు, సూర్యప్రకాష్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీపీ మండల్‌కు ఘన నివాళి

బీపీ మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పూలే సంఘం నాయకులు

రామంతాపూర్,ఆగస్టు 25: బీసీల సమగ్రాభివృద్ధికి బీపీ మండల్ ఎన్నో సేవలందించారని రామంతాపూర్ జ్యోతిరావు పూలే సేవాసంఘం అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్ , గంగపుత్ర సంఘం అధ్యక్షులు ధీటి మల్లయ్య అన్నారు. ఆదివారం బీపీ మండల్ జయంతిని రామంతాపూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బి.నర్సింహ,కె. లక్ష్మణ్,ఎస్. మల్లేశ్ యాదవ్, డి. రాజగోపాల్,జి. సురేశ్,జెట్టప్ప,తదితరులు పాల్గొన్నారు.

'సమాజం-సంస్కృతి పరిణామం'పై ప్రజంటేషన్

ప్రెజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న స్ఫూర్తి ప్రతినిధులు, విద్యార్థులు

కాప్రా, ఆగస్టు 25: తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో టీఎస్ఐఐసీ కాలనీ లయన్స్‌క్లబ్ హాలులో 'సమాజం-సంస్కృతి పరిణామం' అంశంపై ప్రముఖ విజ్ఞానవేత్త, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్ చే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శాస్త్రీయ దృక్పథంతో సంస్కృతిని ఎలా అధ్యయనం చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో గౌడుగు యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, గిరీష్, కర్రె మల్లేషం, గోవిందరావు, గద్దల నరసింహారావు, ఈబీ చారి, ఈసీఐఎల్ నరసింహారావు, రాజమల్లు, శివన్నారాయణ, కే.బాలు, గౌతమ్,జయరాజ్, వెంకటేశ్వరరావు, గగన్‌కుమార్, సాయిసుధీర్‌కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

బొద్ధనగర్ కాలనీలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్,ఆగస్టు25: నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు బొద్ధనగర్ కాలనీలో రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆదివారం చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య, నాయకులు శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు సుధాకర్, సభ్యులు నాగేష్,రాములు,గాంధీ బాబురావు, జంగారెడ్డి, శ్రీనివాస్, రవీంద్రబాబు, వీరన్న, శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరమణ కాలనీ అధ్యక్షుడిగా బి.హరీశ్‌రెడ్డి

బి. హరీశ్‌రెడ్డి

మల్లాపూర్, ఆగస్టు 25: మల్లాపూర్ డివిజన్ వెంకటరమణ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి. హరీశ్‌రెడ్డిని కాలనీవాసులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎం. రాంచందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. వీరేశ్, కోశాధికారి జె. వెంకటేశ్, కార్యదర్శులుగా సృజన్‌రెడ్డి, అసిఫ్‌ఖాన్, జాయింట్ సెక్రటరీగా పి. శివారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి మాట్లాడుతు తనను కాలనీ అధ్యక్షునిగా ఎన్నుకున్న కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేలా తన వంతు బాధ్యతగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.

గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం



చిలుకానగర్ గణేశ్ ఉత్సవ సమితి నూతన కార్యవర్గ ప్రతినిధులు

రామంతాపూర్,ఆగస్టు 25: గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చిలుకానగర్ గణేశ్ ఉత్సవ కమిటి కేంద్ర కమిటీ ఇంద్రాల రమేశ్,ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ రేవల్లి రాజు,కోకన్వీనర్ గోనె శ్రీకాంత్ అన్నారు. ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన కమిటీ కన్వీనర్‌గా రామరాజు యాదవ్,అరగింటి రాజేశ్, కోకన్వీనర్‌గా పెరుమాల్ శివకుమార్,ముత్యాల కృష్ణారెడ్డి,రేషం మనోజ్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పెద్దలు, అధికారులసహకారంతో గణేశ్ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గోనె అంజయ్య, భరత్‌రెడ్డి, వెంకటేశ్ ,సునీల్‌నాయక్,తెలంగాణ సంపత్,అజయ్ గుప్తా,కిరణ్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

కీసర, ఆగస్టు 25: అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..కీసరకు చెందిన సాయికుమార్ రెండు రోజుల క్రితం అదృశ్యమయ్యాడంటూ కీసర పోలీసుస్టేషన్‌లో అతని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులకు ఆదివారం భోగారంలోని ఓ చెరువులో సాయికుమార్ మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని స్థానికుల సహాయంతో చెరువులోంచి బయటకు తీసి మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. కేసును కీసర పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

పరిమళనగర్ కాలనీలో కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- కాప్రా, ఏఎస్‌రావునగర్ డివిజన్లలో ఎమ్మెల్యే పర్యటన
- పరిమళనగర్‌లో కమ్యూనిటీహాల్, సీసీకెమెరాలు ప్రారంభం

కాప్రా, ఆగస్టు 25: ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా, ఏఎస్‌రావునగర్ డివిజన్ల పరిధిలోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిశీలించారు. కాప్రా డివిజన్ సాయిలీలా ఎంక్లేవ్, క్రుపా విల్లాస్, చంద్రపురి కాలనీ ప్రాంతాల్లో డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్య శాశ్వత పరిష్కారం కోసం సాయిలీల కాలనీకి సమీపంలోని ప్రైవేట్ స్థలం యజమానితో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు ప్రతినిధులు తెలిపారు. అనంతరం ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లోని పరిమళనగర్ కాలనీలో కమ్యూనిటీహాల్, సీసీకెమెరాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్నికాలనీల్లో సమస్యలను పరిష్కరించి, వాటి అభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, షేర్‌మణెమ్మ, కాలనీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం

రామంతాపూర్: రామంతాపూర్ డివిజన్‌లోని బాలకృష్ణానగర్‌లో సీవరేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం కాలనీ వాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిష్కారానికి కృషి చేస్తాననిఅన్నారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సీఎంకు లేఖ రాసారు. ఈ కార్యక్రమంలో నాయకులు జహంగీర్, విజయేందర్‌రెడ్డి,కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు అందించడం హర్షణీయం

చర్లపల్లి: పేదలకు నిరంతరం ఉచిత వైద్య సేవలు అందించేందుకు జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి హర్షణీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురంలో శ్రీ చక్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం జనవిజ్ఞాన వేదిక ఉచిత వైద్య శిబిరం తొమ్మిదో వార్షికోత్సవ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించి రోగులకు మందులను పంపిణీ చేశారు. అనంతరం నీట్ 2024లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో 93వ ర్యాంక్ సాధించిన పిట్టల సంజనని సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగరాజు, కోశాధికారి జెన్ని, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, నాయకులు మహేశ్‌గౌడ్, శివకుమార్‌గౌడ్, సోమయ్యాచారి, అండాలి, దుర్గాచారి, వెంకయ్య, కరుణాకర్‌రెడ్డి, వెంకటరామయ్య, శివప్రసాద్, శివశంకర్‌రెడ్డి, శ్రావణ్, మధుసూదన్, చౌదరి, వెంకటరమణ, శేషు, స్పందన, సంజన, వరప్రసాద్, చందన్‌రాజు, ఉదయం భాస్కర్, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి: మందులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బాలకృష్ణానగర్‌లో సీవరేజ్ ను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న బాలకృష్ణానగర్ కాలనీవాసులు

మల్లికార్జునస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు షురూ

కీసరలో మల్లికార్జునస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న యాదవ సంఘం నేతలు

కీసర,ఆగస్టు25: కీసరలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయ చైర్మన్ మచ్చాని జంగయ్యయాదవ్ ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణానికి స్థానిక మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తన కోటాలో రూ.10లక్షలను మంజూరు చేశారు. అదే విధంగా ఆలయాన్ని దాతల సహకారంతో భారీ ఎత్తున నిర్మిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే తమ ఆలయానికి రూ.10లక్షలు కేటాయించడం చాలా సంతోషమని, ఎమ్మెల్యేకు యాదవ సంఘం సభ్యులంతా రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి రమేశ్‌యాదవ్, కమిటీ సభ్యులు శ్రీశైలం యాదవ్,మెట్టు అంజయ్యయాదవ్, చెట్టి శంకరయ్య, ఐలేశ్‌యాదవ్, మల్లేశ్‌యాదవ్, నర్సింహయాదవ్, ఆంజనేయులు యాదవ్, పలువురు పాల్గొన్నారు.

28న కీసరలో జోనల్‌స్థాయి క్రీడలు ప్రారంభం

కీసర, ఆగస్టు 25: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో కీసరలో జోనల్‌స్థాయి క్రికెట్ సెలక్షన్స్ ఈనెల 28న స్వామి నారాయణ ఇంటర్ నేషనల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు జడ్పీ ఉన్నత పాఠశాల కుషాయిగూడ పీడీ ప్రభాకర్ తెలిపారు. 14 నుంచి 17 సంవత్సరాల్లోపు బాలురకు శ్రీ స్వామి నారాయణ ఇంటర్నేషనల్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సెలక్షన్స్ కీసర,కాప్రా మండలాల్లో చదువుతున్న ప్రభుత్వ,ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు అర్హులని 01-01-2011 తరువాత జన్మించిన వారు 14 సంవత్సరాల్లోపు 01-01-2008 తరువాత జన్మించిన వారు 17 సంవత్సరాల లోపు విభాగాలకు అర్హులని అన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఒర్జినల్ బోనఫైడ్, పాస్ ఫొటో అటెస్ట్,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు. ప్రతి పాఠశాల నుంచి ప్రతి విభాగంలో నలుగురు క్రీడాకారులు మాత్రమే తమ సొంత కిట్‌తో హాజరు కావాలని సూచించారు. సెలెక్ట్ అయిన క్రీడాకారులు కీసర జోన్ తరుపున మేడ్చల్ జిల్లాస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. వయస్సు అర్హత కల్గిన జూనియర్ కాలేజీ విద్యార్థులు కూడా పాల్గొనవచ్చునని తెలిపారు.వివరాలకు డి. ప్రభాకర్ పీడీ కుషాయిగూడ ఉన్నత పాఠశాల ఎస్‌జీఎఫ్ జోనల్ సెక్రటరీ గారిని ఫోన్ నెంబర్ 9948263609ను సంప్రందించాలని కోరారు.

నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారం

రామంతాపూర్ విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

రామంతాపూర్,ఆగస్టు 25 : రామంతాపూర్ విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం జరిగింది.నూతన అధ్యక్షులుగా నాగారం శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శిగా కొడపర్తి రామచాంద్రాచారి,కోశాధికారిగా గోవిందారం కోటేశ్వరాచారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామంతాపూర్ విశ్వకర్మల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళి వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈసందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వరావు, బీసీ సంఘాల నాయకులు ఫణిచారి, గ్రేటర్ అధ్యక్షులు మదన్‌మోహన్,నాగారం బాస్కరాచారి,శిఖర్‌శిల్పి,భైరవ రామస్వామి, వెంకటేశం, బాలకృష్ణాచారి, కనకాచారి,ప్రభాకరచారి, సోమయాచారి తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్ కాలనీ..

పీర్జాదిగూడ: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి14వ డివిజన్ వివేకానంద నగర్‌కాలనీ సర్వసభ్య సమావేశం ఆదివారం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కొండే శంకర్, ప్రధానకార్యదర్శిగా కె. నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయ్ ప్రకాష్, ఉపాధ్యక్షులుగా పంగలక్ష్మయ్య, అహ్మద్‌ఖాన్, కోశాధికారిగా తడక శ్రీధర్, గౌరవ అధ్యక్షుడిగా వీరయ్య, కార్యవర్గ సభ్యులుగా శ్రీశైలం, శ్రీనివాస్, బలరామ్, సత్యనారాయణ, పద్మ, మణెమ్మ, సుజాతలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు బుచ్చియాదవ్,జయపాల్‌రెడ్డి, దేవిసింగ్, జయరాంనాయుడు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో నేడు మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, ఆగస్టు 25: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి గర్భాలయంలో సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహింస్తున్నట్లు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

డివిజన్‌లో కార్పొరేటర్ విస్తృత పర్యటన

రామంతాపూర్, ఆగస్టు 25: చిలుకానగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఆదివారం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ విస్తృతంగా పర్యటించారు. శ్రీనగర్ కాలనీ, మల్లికార్జుననగర్ తదితర ప్రాంతాల్లో వాటర్ పైప్‌లైన్, సీవరేజ్ పైప్‌లైన్ పనులను పూర్తి చేస్తామన్నారు.కొత్త సీసీ రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలోహెచ్ఎండబ్ల్యూఎస్ జీఎం సంతోష్‌కుమార్,ఏజీఎం రవీందర్, ఈఈ నాగేందర్, నాయకులు కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

'పార్కు స్థలం కబ్జా కాలేదు'

సమావేశంలో పాల్గొన్న కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

మేడ్చల్, ఆగస్టు 25 : మేడ్చల్ మున్సిపాలిటీ 13వ వార్డులోని ఉమానగర్‌లో ప్లాట్ నంబరు 120లో ఉన్న పార్కు స్థలాన్ని ఎవరూ కబ్జా చేయడం లేదని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు. వారు ఆదివారం సమావేశమైన కమ్యూనిటీ హాల్‌ను కూల్చివేసి, పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలను ఖండించారు. ప్లాట్ నంబరు 120లో ఉన్న పార్కు స్థలాన్ని తాము గుర్తించి, కాపాడుకుంటున్నామన్నారు. ఆ స్థలంలోని కొంత ప్రదేశాన్ని కమ్యూనిటీ హాల్ నిర్మించామని తెలిపారు. మిగితా స్థలాన్ని ఖాళీగా పెట్టుకొని, వినాయక నవరాత్రోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. కమ్యూనిటీ హాల్‌లో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణకు ఇచ్చామని తెలిపారు. దాదాపు 12 ఏండ్లుగా ఎలాంటి అద్దె కూడా తీసుకోవడం లేదన్నారు. 20 ఏండ్ల క్రితం నిర్మించిన కమ్యూనిటీ హాల్ రేకులు పాడైపోయి వర్షం పడితే కురుస్తుందన్నారు. దీంతో తాము కమ్యూనిటీ హాల్‌ను విస్తరించేందుకు, బాగు చేసేందుకు అంగన్‌వాడీ కేంద్రాన్ని మార్చాలని కోరామన్నారు.ఏడాది ముందు నుంచి ఈ విషయాన్ని చెబుతున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రంపై తమకు ఎలాంటి దురుద్దేశం లేదని, సేవలు పొందుతున్న మహిళలు ఆందోళన చెందవద్దని కోరారు. సొంత భవనం ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు లక్ష్మీనర్సింహ, వెంకట్‌రెడ్డి, మునీందర్, పాండు, చంద్రశేఖర్‌రెడ్డి, భిక్షపతి, రంగారావు, శ్రీరాంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కృష్ణాగౌడ్, సుధాకర్ రావు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే విజయాలను సొంతం చేసుకోవచ్చు

బిట్స్ ఫిలానీ విల్ప్ గ్రాడ్యుయేట్స్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ అనిల్ సహస్రబుధే

- బిట్స్ ఫిలానీ విల్ప్‌లో పట్టాలు అందుకున్న వృత్తివిద్యా నిపుణులు
- శిక్షణ పూర్తిచేసుకున్న 7800మంది గ్రాడ్యుయేట్స్
- ప్రొఫెసర్ అనిల్ సహస్రబుధే ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్, నేషనల్ అసెస్‌మెంట్

జవహర్‌నగర్, ఆగస్టు 25: అంకితభావంతోనే అందలమైన భవిష్యత్తు సొంతమవుతుందని, సాంకేతికరణతో ప్రపంచం కొత్త పుంతలు తొక్కుతుందని, నైపుణ్యతతో విజయాలు సొంతం చేసుకోవాలని వృత్తి విద్యలో పట్టాలు అందుకున్న వారికి ప్రొఫెసర్ అనిల్ సహస్రబుధే ఎగ్జిక్యూటీవ్ కమిటీ చైర్మన్, నేషనల్ అసెస్‌మెంట్ పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని బిట్స్‌ఫిలానీ క్యాంపస్‌లో విల్ప్ మెటావర్స్‌లో వృత్తివిద్య శిక్షణను పూర్తిచేసుకున్న పట్టాదారులకు ఆదివారం గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనిల్ సహస్రబుధే హాజరై మాట్లాడుతూ మారుతున్న యాంత్రీకరణ ప్రపంచంలో జ్ఞానానికి తోడు నైపుణ్యతను జోడిస్తే సాధించలేనిదంటూ ఏమీ ఉండదని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్స్ వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేలా సన్నద్ధమవ్వాలని, విల్ప్‌లో విద్యనభ్యసించిన వారు ప్రపంచంలోని బహుళ కంపెనీలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు. 'ఈ రోజు మీ రోజు విజయమని' గ్రాడ్యుయేట్స్ నిత్య పరిశోధకులుగా పనిచేయాలని బిట్స్ ఫిలానీ ఛాన్స్‌లర్ కుమార్ మంగళం బిర్లా వర్చువల్‌గా మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్స్‌కు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సస్కియా లోయర్ డిప్యూటీ వైస్ ఛాన్స్‌లర్, ఇంటర్నేషనల్ ఎంగేజ్‌మెంట్ ఆర్ఎంఐటీ యూనివర్సిటీ, బిట్స్ వైస్ ఛాన్స్‌లర్ రామ్‌గోపాల్‌రావ్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్స్‌కి పట్టాలు పంపణీ చేస్తున్న బిట్స్ ఫిలానీ వైస్ ఛాన్స్‌లర్ రామ్‌గోపాల్‌రావ్

స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరైన శిక్షణ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్స్

స్వచ్ఛంద సేవలతో గుర్తింపు

మల్కాజిగిరి,ఆగస్టు25: పేదల కోసం స్వచ్ఛంద సేవలు చేయడంతో గుర్తింపు ఉంటుందని మాజీ స్పీకర్ మధుసూదనాచారి అన్నారు. ఆదివారం చిక్కడపల్లిలోని త్యాగరాయగాణ సభలో అల్వాల్ మచ్చ బొల్లారంలోని సురేశ్ సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ నర్ల సురేష్ ద్వారా 24సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తించి పినాకిని యూత్ అసోసియేషన్ నర్ల సురేశ్‌ను ఐకాన్ అవార్డుకు ఎంపికచేసింది. మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా సురేష్‌కు ఆ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పినాకిని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళి మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



సురేశ్‌కు 'ఐకాన్' అవార్డును ప్రదానం చేస్తున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి

పేదల సంక్షేమానికి కృషి చేస్తాం

బీజేపీ నాయకుల సమావేశాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

మల్కాజిగిరి, ఆగస్టు 25: పేదల సంక్షేమ కోసం కృషి చేస్తామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరిలోని శ్రీదేవి గార్డెన్స్‌లో బీజేపీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, సునీతశేఖర్ యాదవ్, నాయకులు డాక్టర్ మల్ల రెడ్డి, శ్రీ దుగ్యాల ప్రదీప్‌కుమార్, మాధవి, జయశ్రీ, బాలచందర్ గౌడ్, వెంకటేష్, ప్రసన్న, నరహరితేజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాల పంపిణీ

బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఔరా ఎండీ వేణుగోపాల్‌రావు

శామీర్‌పేట, ఆగస్టు 25 : మూడుచింతపల్లి మండలం కేశ్వాపూర్ గ్రామ విద్యార్థులకు ఔరా లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో బ్యాగులను, నోటు పుస్తకాలు, జామెట్రీ బాక్స్‌లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ సీఎంఆర్ నిధుల ద్వారా విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలను అందజేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం, దాతల ఇచ్చే అవకాశాలను వినియోగించుకొని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, ఉపేందర్ గౌడ్, కార్యదర్శి మల్లికార్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

శామీర్‌పేట, ఆగస్టు 25: మండల పరిధిలోని ఆలియాబాద్, మజీద్‌పూర్, లాల్‌గడీమలక్‌పేటకు విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ హెచ్‌బీఎల్ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల దృష్ట్యా సోమ వారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపిస్తున్నామన్నారు.